క్లుప్తంగా

లయన్స్ క్లబ్ చైర్మన్‌కు సన్మానం



శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: లయన్స్‌క్లబ్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్‌ను తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తినెహ్రూ గౌడ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమిలి శ్రీనివాస్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా..



చెక్కు అందజేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ అండగా ఉంటుందని పార్టీ నాయకుడు దండా రంగయ్య అన్నారు. మండలంలోని రాజేశ్వరపురంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త ఆకుతోట ఉమామహేశ్వరరావుకు పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును గురువారం కుటుంబ సభ్యులకు అందించారు. ఎంపీటీసీ చంద్రమ్మ, సొసైటీ డైరెక్టర్ బోనగిరి కిరణ్, వడ్లమూడి ఏసు, పుసులూరి రమేష్, సంపత్, వెంకటరావు, నాగేశ్వరరావు, లింగ పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఎం టూటౌన్ కమిటీ, బీవీకే ఆధ్వర్యంలో ప్రతీ నెల నిర్వహించే నెలనెలా వైద్యశిబిరం జూన్ 1న శనివారం ఖమ్మంలోని మంచికంటి హాల్‌లో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, వై.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 11 వరకు వైద్య శిబిరం ఉంటుందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జీవాల వ్యాధులపై అవగాహన ఉండాలి

నేలకొండపల్లి: గొర్రెల, మేకలకు వచ్చే సీజనల్ వ్యాధులపై పెంపకందారులకు అవగాహన కలిగి ఉండాలని, వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ చెరువుమాదారం వైద్యశాల జూనియర్ అసిస్టెంట్ ఎం.స్వరూప సూచించారు. మండలంలోని బైరవునిపల్లిలో గురువారం గొర్రెలు, మేకలకు చిటికె వ్యాధి రాకుండా టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ మురళీకృష్ణ, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, కార్యదర్శి నూక వెంకటేశ్వరరావు, సభ్యులు కనకబండి కనకరాజు, చల్లా కృష్ణ, బాలిన కృష్ణంరాజు, గోపాల మిత్రలు వేనేపల్లి వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లవ్ మీ
వినోద	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
సాయిరాం	హిట్‌లిస్ట్
ఆదిత్య	గమ్‌గమ్ గణేశా
శ్రీనివాస	భజే వాయువేగం

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	36	బచ్చలికూర	4 / 20
వంకాయ	20		
బెండకాయ	26	పాలకూర	3 / 20
పచ్చిమిర్చి	100		
కాకర	56	చుక్కకూర	3 / 20
బీర	66		
దొండ	20	తోటకూర	4 / 20
పొట్లకాయ	40		
చిక్కుడు	110	గోంగూర	3 / 20
గోరుచిక్కుడు	66		
క్యాబేజీ	24	మెంతికూర	3 / 20
క్యాలీఫ్లవర్	24		
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1 / 30
చామగడ్డ	50		
క్యారెట్	50	పుదీన	1 / 20
క్యాప్సికం	50		

-ఖమ్మం వ్యవసాయం

నల్లబంగారంగా మట్టి..!

చెరువు మట్టితో చేనుకు పుష్టి
- 'ఉపాధి' పనుల్లో తవ్విన మట్టిని ట్రాక్టర్లతో తీసుకెళ్తున్న రైతులు
- అధిక దిగుబడులకు దోహదం
- ప్రోత్సహిస్తున్న అధికారులు



చెరువులో పూడికమట్టిని ట్రాక్టర్‌లో లోడ్ చేస్తున్న ఉపాధి కూలీలు

కామేపల్లి: నల్లమట్టి కోసం రైతులు ఎగబడుతున్నారు. ఉపాధిహామీ పనులు జరుగుతున్న చెరువుల వద్దకు వెళ్లి వంతుల వారీగా ట్రాక్టర్లతో తమ పంట చేల్లలోకి తరలించుకువెళ్తున్నారు. రైతులు ట్రాక్టర్లకు అద్దెలు చెల్లించి మరీ మట్టిని తరలించుకుంటున్నారు. తమ చేలలో పోసుకుని చేనంతా చల్లుకుంటున్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనులు సాగుతున్న నేపథ్యంలో కూలీలు తవ్విన పూడికమట్టిని రైతులు తమ పొలాల్లో తరలించుకుంటున్నారు. చెరువు మట్టిని పొలాలల్లో వేసుకోవడంతో పంటలు సంమృద్ధిగా పండుతాయని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఈజీఎస్ ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడమే కాక రైతులకు దోహదపడే ప్రయోజనాలపై అధికారులు దృష్టి పెట్టారు. గతంలో మట్టిని తమ పంట చేలలోకి తరలించేందుకు అంతగా మొగ్గు చూపే వారు కాదు. ఇప్పుడు పూడికతీత మట్టితో కలిగే ప్రయోజనాలతో పాటు కొంత మంది రైతులు మట్టిని తరలించి పొందిన ప్రయోజనాన్ని చూసిన రైతులు ప్రస్తుతం స్వచ్ఛందంగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని చెరువుల్లో పూడికమట్టిని పొలాలకు తరలించుకుంటున్నారు. ఈజీఎస్, వ్యవసాయాధికారులు మట్టిని తరలించుకునేలా రైతులను చైతన్యపర్చడంతో పాటు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారు. దీంతో మండలంలో ఇప్పటివరకు సుమారుగా 8 వేల ట్రిప్పులకు పైగా మట్టిని పొలాలకు తరలించినట్లు ఈజీఎస్ అధికారులు చెబుతున్నారు.

పోటీ పడి మరీ..

నల్లమట్టిలో భూమికి కావాల్సిన పోషక విలువలు ఉంటాయి. ఇవి పంటలు పండడానికి దోహదపడతాయి. ప్రస్తుతం చాలా గ్రామాల్లోని చెరువులు,కుంటల్లో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. దీంతో రైతులు ఉపాధి పనులు జరిగే చోటుకు వచ్చి నల్లమట్టిని ట్రాక్టర్ల ద్వారా అద్దె చెల్లించి మరి తీసుకెళ్తున్నారు.

చెరువు మట్టిలో పోషకాలు..



పొలంలో మట్టి పోసుకుంటున్న రైతు

వర్షాలు బాగా కురిసినప్పుడు ఎత్తయిన ప్రదేశాల నుంచి వర్షపు నీటితో పాటు ఇసుక, బంకమట్టి, ఒండ్రుమట్టి, వివిధ ప్రాంతాల్లో కుళ్లిన వ్యర్థ పదార్థాలు కలిసి చెరువులోకి చెరతాయి. చెరువులో నీరు ఉన్నంత కాలం లోపలే కుళ్లి మంచి సేంద్రియ కర్బనంగా మారుతుంది. చెరువు మట్టిలో 70 శాతం ఒండ్రు, 30 శాతం బంకమట్టి, పంటలకు అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాష్‌తో పాటు సూక్ష్మ పోషకాలు ఉంటాయి. చెరువు మట్టిని భూముల్లో వేయడంతో నీటినిల్వ సామర్థ్యం పెరిగి అధిక దిగుబడులు వస్తాయి. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు.

రైతులను ప్రోత్సహిస్తున్నాం



చెరువుల్లో పూడిక మట్టిని పంట చేలల్లోకి రైతులు తీసుకెళ్లడం వల్ల కలిగే ప్రయోజనాలు అయా గ్రామాల్లో రైతులకు వివరిస్తున్నాం.ఈ మట్టిని ట్రాక్టర్‌లో ఉపాధి హామీ కూలీలు ఉచితంగా లోడ్ చేసి ఇస్తారు. కావాల్సిన రైతులు పని జరుగుతున్న చెరువుల్లోకి ట్రాక్టర్లు స్వయంగా పంపి కూలీల ద్వారా లోడ్ చేయించుకుంటున్నారు.

– ఎంపీడీఓ రవీందర్, కామేపల్లి

భూసారం పెరుగుతుంది..



చెరువులోని పూడిక మట్టి రైతులకు సేంద్రియ ఎరువులతో సమానంగా పని చేస్తుంది. ఎర్ర నేలల భూముల్లో పంటలు సాగు చేసే రైతులు ఎక్కువగా నల్లమట్టిని వినియోగించుకోవాలి. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా తీసే మట్టి పెళ్లల్లో ఎక్కువగా సేంద్రియ ఎరువులు ఉంటాయి. భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది.

– భూక్యా తారాదేవి, ఏఓ, కామేపల్లి

రోడ్డుపైకి డ్రెయినేజీ నీరు రానివ్వొద్దు

- పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి



పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ప్రతీ డివిజన్‌లో డ్రెయినేజీలన్నింటినీ శుభ్రం చేయాలని, వర్షాకాలంలో ఏ డ్రెయినేజీ పొంగి పొర్లకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం నగరంలోని పలు డివిజన్లలో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి అనంతరం కేఎంసీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ డివిజన్‌లో ఉన్న డ్రెయినేజీలను శుభ్రం చేయాలని, ఈ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డుపై ఎక్కడా నీరు నిల్వ ఉండవద్దని, అలాగే రోడ్డు వెంట ఖాళీ స్థలాల్లో, గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల్లో జాప్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

'అమ్మ' పనులు త్వరగా పూర్తి చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి పనులను సకాలంలో పూర్తి చేయాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరంలోని రమణగుట్టలో గల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పూర్తి చేసిన పనులు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో నీటి సౌకర్యం ఉండాలని, నూతన టాయిలెట్లు అవసరమైన చోట నిర్మించాలని, మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. విద్యుత్ పనులు పూర్తి చేయాలని, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో బడిబాట కార్యక్రమాన్ని గొప్పగా చేపట్టాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు.

బీటీ-3 పత్తి విత్తనాలు సాగు చేయొద్దు



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు

కామేపల్లి: రైతులు బీటీ-3 పత్తి విత్తనాలను సాగు చేయొద్దని, బీటీ-3 విత్తనాలు అమ్మినా, కొనుగోలు చేసినా చట్టరీత్యానేరమని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఖమ్మం డివిజన్ ఏడీఏ అజ్మీరా శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం మండలంలోని సుక్కితండా, పూసలతండా, బాసిత్‌నగర్ గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యాన రైతులు విత్తనాల కొనుగోలుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి అపరిచిత వ్యక్తులు నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడి, తక్కువ ధర అంటూ నకిలీ విత్తనాలను అట్టకడతారని అలాంటి వారి వద్ద విత్తనాలను కొనుగోలు చేస్తే రైతులు నష్టపోతారని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ప్యాకెట్‌కు సంబంధించిన రశీదును తప్పనిసరిగా తీసుకోని భద్రపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ భూక్యా తారాదేవి, ఏఈఓ ఉషా, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న విజయచంద్ర

నేలకొండపల్లి: రైతులు కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు రశీదు ఇవ్వాలని, ఎమ్మార్పీకి మించి ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కూసుమంచి ఏడీఏ ఎస్.విజయచంద్ర అన్నారు. మండలంలోని చెన్నారం, మంగాపురంతండా గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘం గోడౌన్లు, ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ పాయింట్‌లో రికార్డుల ప్రకారం ఉన్నాయో లేవా అని పరిశీలించారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎరువుల దుకాణంలో కొనుగోలు చేసిన వాటిని తప్పకుండా దరఖాస్తు అందించాలని ఆదేశించారు. యజమానులు తప్పకుండా రికార్డు నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారిణి డి.అరుణకుమారి, చెన్నారం సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు, చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు దీరావత్ రాధాకృష్ణమూర్తి, రైతుప్రతినిధులు సుల్తాన్ వీరబాబు, ఏఈఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులు ఆదర్శవంతంగా ఎదగాలి



చిన్నారులతో రాజేష్ గార్గే, సభ్యులు

ఖమ్మం వైద్యవిభాగం: సమాజంలో ఎదిగేందుకు తలసేమియా చిన్నారులు లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని అధిగమించి ఆదర్శవంతంగా నిలవాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యులు రాజేష్ గర్గే అన్నారు. గురువారం ఖమ్మంలోని రితన్య ఆస్పత్రిని తలసేమియా డే కేర్ సెంటర్‌లో తలసేమియా చిన్నారులు, వారి తల్లిదండ్రులతో సమావేశం అయ్యారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారులకు సంకల్ప సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వ్యాధి పట్ల ఎవరు ఆందోళన చెందొద్దన్నారు. బోన్ మ్యారో చికిత్స చేయించుకున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో చిన్నారులను కాపాడుకోగాలుగుతున్నామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణ మూర్తి, సంస్థ బాధ్యులు రావిచందర్, అనిత, పావని, పి.ఉదయ్ భాస్కర్, ఎస్. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

తిరుమలాయపాలెం: ప్రగతి శీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ ఖమ్మం డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన తండ్రి పసలాది వీరస్వామి మండలంలోని పిండిప్రోలు గురువారం మృతిచెందగా పలువురు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, రాయల వెంకటనారాయణ, నాగేశ్వరరావు, సుభాస్ చంద్ర బోస్, పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, ఝాన్సీ, లలిత, హనుమంతరావు, వెంకటస్వామి, నవీన్, వెంకన్న, సరోజన, సైదులు, మల్లయ్య, బోసు తదితరులు ఉన్నారు.

సేవలు ప్రశంసనీయం

నేలకొండపల్లి: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ గురువారం పదవీ విరమణ చేసిన చావా దుర్గ సేవలు ప్రశంసనీయమన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌ఓగా పదవీ విరమణ సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు. మండల వైద్యాధికారి ఆర్.శ్రావణ్‌కుమార్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్. రాజేష్, ల్యాబ్ టెక్నిషియన్ ఈగ అనిల్ కుమార్, ఏఎన్‌యంలు కల్పన, శ్రీదేవి, అనురాధ, జ్యోతి, నాగమణి, సిబ్బంది వీరన్న పాల్గొన్నారు.

దేవాలయ భూముల కౌలు వేలం

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన సాగు భూములను సాగు కోసం కౌలు వేలం వేయనున్నట్టు దేవాలయం ఈఓ కె.శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయానికి చెందిన భూములను జూన్ 7న ఉదయం 10 గంటలకు పాట దేవాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది పాటు కౌలు సాగుకు వేలం పాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రైతులు రూ.10 వేలు డిపాజిట్ కట్టి పాటలో పాల్గొనాలని కోరారు. అదే విధంగా నేలకొండపల్లి శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయానికి చెందిన దుకాణాలను వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

కూలిన రైతుబజార్ ప్రహరీ..



కూలిపోయిన రైతుబజార్ ప్రహరీ

ఖమ్మంవ్యవసాయం: ఇటీవల సంభవించిన ఈదురుగాలులు, అకాల వర్షానికి నగరంలోని త్రీటౌన్ హర్కారా బావి సెంటర్‌లో ఉన్న రైతుబజార్ ప్రహరీ కూలిపోయింది. నగరంలోని త్రీటౌన్ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ప్రభుత్వం మున్సిపల్ శాఖ మూడేళ్ల క్రితం కూరగాయల మార్కెట్‌ను నిర్మించగా రైతు బజార్‌గా నిర్వహించేందుకు మార్కెటింగ్ శాఖకు అప్పగించింది. అయితే ఈ మార్కెట్ రైతుబజార్ ఆదరణను నోచుకోకపోగా ప్రస్తుతం ఇద్దరు ముగ్గురు వ్యాపారులు ఈ మార్కెట్‌లో కూరగాయలను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ప్రహరీ కూలిపోవటంతో రక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని, వెంటనే ప్రహరీ నిర్మించిమార్కెట్‌ను నిర్వహణలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం ప్రారంభం



శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం-2 గురువారం ప్రారంభించారు. సుమారు 500 మంది విద్యార్థులు ఎన్‌సీసీ శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సైనిక ఉన్నతాధికారులు కల్నన్, నవీన్ యాదవ్, కేఆర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ శిక్షణలో సైనిక నియమావళి, సమాజ జీవనం, ఆరోగ్యం, పరిశుభ్రత, విపత్తుల నిర్వహణ, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మానసిక, శారీరక వికాసం, నాయకత్వ లక్షణాలు తదితర వాటి గురించి వివరించారు. శిక్షణ పొందిన వారిలో అర్హులైన వారిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీలోని సైనిక శిబిరానికి ఎంపికచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌కుమార్, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని నియంత్రించాలి



మాట్లాడుతున్న వెంకటేష్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఫీజుల దోపిడీని నియంత్రించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వి.వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు హద్దు లేకుండా పోయిందని, ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడడంతో ఎల్‌కేజీ, యూకేజీ విద్యకే లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు విష్ణు, రాకేష్, స్టాలిన్, నరేందర్, సందీప్ పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

కూసుమంచి: ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దారు సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 25 శాతం మందికి ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులను వసూలు చేస్తూ తల్లిదండ్రులను పీడిస్తున్నారని, దీనిపై నియంత్రణ లేదన్నారు. నాయకులు నాగచైతన్య, చరణ్, ఉమేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంరూరల్: ఉపాధిహామీలో పని చేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి వి.నాగేశ్వరరావు అన్నారు. మడలంలోని పోలేపల్లిలో జరుగుతున్న ఉపాధి పనుల ప్రాంతాన్ని గురువారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని పిల్లలకు ఆయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. రాంబాబు, మద్దెల కేశవులు, కె.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

యువత సమస్యలు..

ఖమ్మంరూరల్: రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రధానంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బాణోత్ ప్రేమ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని ఎం వెంకటాయపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూన్‌6న ముచ్చర్లలో జరిగే పీవైఎల్ రాజకీయ శిక్షణా తరగతుల్లో జిల్లా నుండి పలువురు ప్రతినిధులు హాజరు కావాలన్నారు. ఎస్‌కే. రాకేష్, ఎం. వెంకటేష్, పరికపల్లి. మధు, సంతోష్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ

నేలకొండపల్లి: మండలంలోని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం విత్తనాలను చైర్మన్ తన్నీరు సత్య నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్సిడీపై విత్తనాలు వినియోగించుకోవాలని, జీలుగులు, జనుములు, పచ్చి రొట్ట విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లతో లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణాధికారి శిరేఖ, సభ్యులు భుజంగరావు, పొన్నం శివరాజు, గుగులోత్ కమల, రైతులు సిబ్బంది పాల్గొన్నార

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



ఖమ్మంరూరల్: జెండావిష్కరిస్తున్న నాయికులు

ఖమ్మంరూరల్: మండలంలోనిని జలగంగనర్‌లో గురువారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్‌రావు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాయకులు నర్సయ్య, సుబ్బయ్య, దేవి, వెంకన్న, రామయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో సీఐటీయూ జెండాను సంఘం మండల కార్యదర్శి వీరన్న ఆవిష్కరించారు. నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, వెంకటేష్, అంగిరేకుల నర్సయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ గుండాల కృష్ణ, సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: టీసీఎస్ కంపెనీ ప్రతీ ఏడాది నిర్వహించే జాతీయస్థాయి పరీక్షలో తమ విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వివిధ దశలలో నిర్వహించే ఈ పరీక్షలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వివాహ వేడుకలో ప్రముఖులు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న రాయల నాగేశ్వరరావు, నాయకులు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో గురువారం జరిగిన కొమ్ము వెంకన్న కుమారుడి వివాహ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీఆర్‌డీఓ సన్యాసయ్య హాజరై నూతన వధూవరులు గోపి సౌజన్యలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండబాల వెంకన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉన్నం రాజశేఖర్, మోహన్ తదితరులు ఉన్నారు.

విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలి

కామేపల్లి: ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసే అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు కేలోత్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యాన రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌కు వినతపత్రం అందజేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. ఏకకాలంలోనే రూ.2 లక్షల రుణమాఫీ చేసి వెంటనే రుణాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ లక్ష్మణ్, గుగులోత్ తేజ, వడ్డే వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి బాలు తదితరులు పాల్గొన్నారు.